క్లుప్తంగా

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి



రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

పెద్దపల్లిరూరల్‌: గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపర్చడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఎల్‌పీవో వేణుగోపాల్‌ ఆదేశించారు. పెద్దపల్లి మండలం భోజన్నపేట పంచాయతీ కార్యాలయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ రికార్డులను పరిశీలించారు. పంచాయతీ పరిధిలో చేపట్టే ప్రతీ పనిని రిజిస్టర్‌లో నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శి శైలజకు సూచించారు.

బదిలీపై వెళ్తున్న ఉన్నతాధికారులకు వీడ్కోలు



సత్కరిస్తున్న రైల్వే కాంట్రాక్టు కార్మికులు

రామగుండం: రామగుండం రైల్వే ఆర్‌వోహెచ్‌ డిపోకు నూతనంగా వచ్చిన ఎస్‌ఎస్‌ఈ పాండు, బదిలీపై వెళ్తున్న ఎస్‌ఎస్‌ఈ పాపారావును శనివారం తెలంగాణ రైల్వే కాంట్రాక్టు, క్యాజువల్‌ అండ్‌ అదర్‌ ఆల్‌ హమాలీ వర్కర్స్‌ యూనియన్‌ (సీఐటీయు అనుబంధం) ఆధ్వర్యంలో ఆర్‌వోహెచ్‌ కార్యాలయంలో సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్‌ గౌరవ అధ్యక్షుడు ఎం.రామాచారి, గౌరవ సలహాదారు భిక్షపతి, యాసిన్‌, తిరుపతి, సరళ, ప్రదీప్‌, తాజ్‌బాబా, వినోద్‌, అమృత ఉన్నారు.

విద్యార్థికి సన్మానం



సన్మానిస్తున్న గోటికార్‌ కిషన్‌

మంథని: మలేసియాలో జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించిన మంథనికి చెందిన మెట్టు హాసినిని కాంగ్రెస్‌ నాయకులు ఘనంగా సన్మానించారు. మంథనిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం కాంగ్రెస్‌ నాయకులు గోటికారి కిషన్‌ ఆధ్వర్యంలో కరాటే శిక్షకుడు కావేటి సమ్మయ్య, విద్యార్థినిని సన్మానించారు. బండారి ప్రసాద్‌, మంథని సురేశ్‌, గుండా రాజు, పర్శవేన మోహన్‌, అజీమ్‌ఖాన్‌, గుంటిపల్లి సమ్మయ్య, ఎరుకల మధు, దొరగొర్ల శ్రీనివాస్‌యాదవ్‌, మంథని శ్రీనివాస్‌, చంద్రు రాయమల్లు, ఊదరి లక్ష్మయ్య, తాళ్లపల్లి సత్యనారాయణగౌడ్‌, అక్కపాక సదయ్య, బజార్‌ మల్లేశం, కొండ మహేందర్‌, ఐటి పాముల సదానందం, వంగల తిరుమలేశ్‌ పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సాలో నైపుణ్య కేంద్రం ఏర్పాటుకు అనుమతి



ఎంవోయూ అందుకుంటున్న నవత

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్‌ కాలేజీలో వీ హబ్‌ నైపుణ్యశిక్షణ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కాలేజీ డైరెక్టర్‌ ఎడవల్లి నవత ఎంవోయూ పత్రాన్ని అందుకున్నారు. పెద్దపల్లిలో 26ఏళ్లుగా సకల సౌకర్యాలతో పలు కోర్సుల్లో బోధన చేస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించి వీ హబ్‌ స్కిల్‌ డెవలప్‌మెంట్‌ సెంటర్‌ ఏర్పాటుకు అనుమతిచ్చిందని డైరెక్టర్‌ తెలిపారు. ప్రిన్సిపాల్‌ శ్రీనివాస్‌, ఏవో పవన్‌కుమార్‌ తదితరులు ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత

కమాన్‌పూర్‌: మండల కేంద్రంలోని పిల్లిపల్లెకు చెందిన పిడుగు రాములు కొన్నిరోజుల నుంచి అనారోగ్యంతో హైదరాబాద్‌ నిమ్స్‌ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యం కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు తెలపగా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌వోసీ పత్రాన్ని మంత్రి పీఏ శనివారం రాములు కుమారునికి అందజేశారు.

హనుమాన్‌ ఆలయంలో అఖండ పారాయణం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్‌ యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలతో పాటు అఖండ శ్రీరామ, జయరామ పారాయణం నిర్వహించారు. కాలనీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 200మంది స్వాములతో పాటు వెయ్యి మంది భక్తులకు మధ్యాహ్నం మహా అన్న ప్రసాద వితరణ (అన్నదానం) చేశారు. ఆలయ కమిటీ చైర్మన్‌ దాసరి శ్రీనివాస్‌ కమిటీ సభ్యులు, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు అనంతుల రాజు, అంజన్న స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

క్రీడల్లో శిక్షణ.. చిన్నారుల సాధన

- ఆటల్లో మెలకువలు నేర్పిస్తున్న సమ్మర్‌కోచింగ్‌ క్యాంపులు
- వాలీబాల్‌, ఫుట్‌బాల్‌, త్రోబాల్‌, బాస్కెట్‌బాల్‌లో శిక్షణ
- సందడిగా సింగరేణి క్రీడా స్టేడియాలు



ఫుట్‌బాల్‌ ఆడుతున్న చిన్నారులు



అబ్దుల్‌కలాం స్టేడియంలో రన్నింగ్‌ ప్రాక్టీస్‌ చేస్తున్న చిన్నారులు

గోదావరిఖని: సమ్మర్‌ కోచింగ్‌ క్యాంపులతో క్రీడా మైదానాలు కళకళలాడుతున్నాయి. రామగుండం రీజియన్‌లోని ఆర్జీ–1, 2, 3 ఏరియాల్లో చిన్నారులకు 25రోజుల పాటు ఆటల్లో తర్ఫీదునిచ్చేందుకు క్రీడా శిక్షణ శిబిరాలు కొనసాగుతున్నాయి. వేసవి సెలవుల్లో చిన్నారులు పలు ఆటల్లో రాణించడానికి సింగరేణి సంస్థ ఈ ఏర్పాట్లు చేసింది. వాలీబాల్‌, ఫుట్‌బాల్‌, బాస్కెట్‌బాల్‌, కరాటే అథ్లెటిక్‌లో చిన్నారులకు నిష్ణాతులైన నిపుణుల ద్వారా శిక్షణ అందిస్తున్నారు. వేసవి సెలవుల్లో ఇంటికే పరిమితం కాకుండా ఆటల్లో శిక్షణ పొంది రాబోయే రోజుల్లో ఉజ్వల భవిష్యత్‌ పొందాలనే ఉద్దేశంతో యాజమాన్యం ఈ ఏర్పాట్లు చేసింది. ఆర్జీ–1 ఏరియాలోని స్థానిక లాల్‌బహదూర్‌ స్టేడియం, ఆర్జీ–2 ఏరియాలోని యైటింక్లయిన్‌కాలనీలోని అబ్దుల్‌కలాంస్టేడియం, ఆర్జీ–3 ఏరియాలోని రాణిరుద్రమదేవి స్టేడియంలో ఈ సమ్మర్‌ కోచింగ్‌లు కొనసాగుతున్నాయి. గతనెల 30 నుంచి ప్రారంభమైన ఈ శిక్షణ ఈనెల 24తో ముగియనుంది. తర్వాత వారికి సింగరేణి సర్టిఫికెట్లు అందజేస్తుంది.

మెలకువలు నేర్చుకుంటున్నా



వేసవి సెలవుల్లో క్రీడలు నేర్పించడం సంతోషంగా ఉంది. ఆటల్లో కొత్త మెలకువలు నేర్చుకుంటున్నా. ప్రతీరోజు ఆటలతో ఉల్లాసంగా సాగుతోంది. వేసవి సెలవులు ఎంజాయ్‌గా చేస్తున్నా.
– రోషన్‌మనీ, యైటింక్లయిన్‌కాలనీ

వాలీబాల్‌ అంటే ఇష్టం



వాలీబాల్‌ అంటే ఎంతో ఇష్టం. ప్రత్యేక కోచ్‌ను పెట్టి ఆటలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. శిక్షణ తర్వాత జిల్లా, రాష్ట్రస్థాయి వాలీబాల్‌ క్రీడాకారుడిగా ఎదగాలని ఉంది.
– సాయిసుశాంత్‌, యెటింక్లయిన్‌కాలనీ

సింగరేణికి కృతజ్ఞతలు



అథ్లెటిక్స్‌ పోటీల్లో మంచి శిక్షణ ఇస్తున్నారు. సింగరేణి యాజమాన్యం ఇస్తున్న శిక్షణ చాలా బాగుంది. అన్ని ఆటల్లో శిక్షణ పొందుతున్నాం. అనేక కొత్త విషయాలు చెప్తున్నారు. సింగరేణికి కృతజ్ఞతలు.
– గీట్ల మహతి, గోదావరిఖని

సంతోషంగా ఉంది



ఫుట్‌బాల్‌ ఆటలో కొత్త విషయాలు చెప్తూ ప్రతీరోజు శిక్షణ ఇస్తున్నారు. దీంతో ధైర్యంగా ముందుకెళ్తున్నాం. రాబోయే రోజుల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణిస్తాననే ధీమా వచ్చింది.
– బిజిగిరి సాత్విక, గోదావరిఖని

ఆటకు సిద్ధం చేస్తున్నాం



గ్రౌండ్‌కు వచ్చే చిన్నారులకు ముందుగా ఆటకు సిద్ధం చేస్తున్నాం. క్రీడల్లో మెలకువలు నేర్పిస్తున్నాం. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో ఉండే విధివిధానాలు నేర్పడంతో పాటు అన్ని అంశాల్లో శిక్షణ ఇస్తున్నాం.
– శివ, బాస్కెట్‌బాల్‌ కోచ్‌, ఆర్జీ–2 ఏరియా

శిక్షణ బాగా ఇస్తున్నారు



క్రీడల్లో శిక్షణ బాగా ఇస్తున్నారు. వేసవి సెలవుల్లో ఇంటివద్దే గడపకుండా ప్రతీరోజు క్రీడల్లో తర్ఫీదు ఇవ్వడంతో ఎంతగానే నేర్చుకుంటున్నా. ప్రతీరోజు శిక్షణతో చాలా ఆక్టివ్‌ ఉంటూ క్రీడల్లో కొత్త విషయాలు తెలుసుకుంటున్నాం.
– శ్రీవర్షిణి, యైటింక్లయిన్‌కాలనీ

దేవాదాయశాఖ అధికారులపై చర్య తీసుకోవాలి

గోదావరిఖని: పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ విషయంలో ప్రొటోకాల్‌ పాటించని దేవాదాయ శాఖ అధికారులపై చర్య తీసుకోవాలని కాంగ్రెస్‌ నాయకులు డిమాండ్‌ చేశారు. స్థానిక టీజంక్షన్‌ వద్ద శనివారం వారు ప్లకార్డులతో నిరసన తెలిపారు. అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు కనీసం సమాచారం ఇవ్వలేదని, అధికారికంగా ముద్రించిన ఫ్లెక్సీల్లో కూడా ఎంపీ ఫొటో లేకుండా చేశారన్నారు. నాయకులు కామ విజయ్‌, రాచకొండ కోటేశ్వర్లు, మల్లేశ్‌యాదవ్‌, తిప్పారపు మధు, నర్సింగ్‌, ముచ్చకుర్తి మహేశ్‌, కృష్ణ, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌, విజయ్‌, రౌతు శ్రీకాంత్‌, మహేందర్‌, అరవింద్‌ పాల్గొన్నారు.

ఎంపీకి క్షమాపణ చెప్పాలి

ధర్మారం: సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్న వేడుకల్లో ప్రొటోకాల్‌ పాటించకుండా ఎంపీ వంశీకృష్ణను అవమానించిన దేవాదాయశాఖ అధికారులు వెంటనే క్షమాపణ చెప్పాలని దళితసంఘం నాయకులు డిమాండ్‌ చేశారు. శనివారం దళితసంఘం నాయకులు గందం నారాయణ, గుమ్మడి శ్రీనివాస్‌, గందం ప్రశాంత్‌ మాట్లాడుతూ ఎంపీకి ఆహ్వానం అందించకపోవడం దారుణమన్నారు.



గోదావరిఖని: నిరసన తెలుపుతున్న నాయకులు

అధికారులు బాధ్యత వహించాలి

రామగుండం: కాళేశ్వరం పుష్కరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొటోకాల్‌ను విస్మరిస్తూ పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు జరిగిన అవమానంపై దేవాదాయశాఖ అధికారులు బాధ్యత వహించాలని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్‌ డివిజనల్‌ ప్రజా సంబంధాల ప్రతినిధి అనుమాస శ్రీనివాస్‌ డిమాండ్‌ చేశారు. శనివారం స్థానిక రైల్వేస్టేషన్‌ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కన్నూరి సతీశ్‌, గణేశ్‌, శ్రీకాంత్‌, రాజేశ్‌ ఉన్నారు. కాగా అంతర్గాం మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ప్రతినిధులు కందుగుల కుమార్‌, గాదం శ్రీనివాస్‌, కోల శ్రీనివాస్‌, చింతల ప్రసన్న, భూపెల్లి రాజేశ్‌, శంకర్‌, ఆనంద్‌, శివ పాల్గొన్నారు.

ఆపరేషన్‌ కగార్‌ వెంటనే నిలిపివేయాలి



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: ఆపరేషన్‌ కగార్‌ నిలిపివేసి మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత కమ్యూనిస్ట్‌ పార్టీ జిల్లా మహాసభలు జూన్‌ 15న జిల్లా కేంద్రంలో జరగనున్నట్లు తెలిపారు. వెంటనే ఆపరేషన్‌ కగార్‌ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని డిమాండ్‌ చేశారు. సమావేశంలో నగర కార్యదర్శి కనకరాజ్‌, నాయకులు గౌతమ్‌ గోవర్ధన్‌, గోసిక మోహన్‌, తాళ్లపల్లి మల్ల య్య, మడికొండ ఓదెమ్మ, తొడుపునూరి రమేశ్‌కుమార్‌, ఆసాల రమ, పడాల కనకరాజు, చెప్యాల మహేందర్‌రావు, రేణికుంట్ల ప్రీతం, అబ్దుల్‌ కరీం, చంద్రశేఖర్‌ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• వృద్ధురాలి మెడలోంచి పుస్తెలతాడు అపహరణ

ముత్తారం: ముత్తారంలోని కాసర్లగడ్డకు చెందిన పింగిలి ప్రమీల అనే వృద్ధురాలు ఇంట్లో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి దొంగతనానికి పాల్పడ్డాడు. కాసర్లగడ్డ బస్టాండ్‌ సమీపంలో ఉన్న వృద్ధురాలి ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి చొరబడి వృద్ధురాలిని కొట్టి మెడలో నుంచి పుస్తెలతాడు దొంగలించి పారిపోయాడు. స్థానికులు వెంబడించినా దొరకలేదు. పుస్తెలతాడు రెండున్నర తులాలు ఉంటుందని వృద్ధురాలు వాపోయింది. సంఘటన స్థలాన్ని ఎస్సై నరేశ్‌ పరిశీలించారు.

• 23న తిరంగా యాత్ర

పెద్దపల్లిరూరల్‌: భారత సైన్యానికి మద్దతుగా 23న పెద్దపల్లిలో చేపట్టనున్న తిరంగా యాత్రలో రాజకీయాలకతీతంగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, కాశిపేట లింగయ్య కోరారు. జిల్లా కేంద్రంలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు ఠాకూర్‌ రాంసింగ్‌, శ్రీ నివాసరావు, సదానందం, సమ్మయ్య, చక్రధర్‌ రెడ్డి, దిలీప్‌కుమార్‌, అశోక్‌రావు పాల్గొన్నారు.

• విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

పెద్దపల్లిరూరల్‌: మండలంలోని బొంపల్లి గ్రామ పంచాయతీ పరిధి మేరపల్లికి చెందిన బోయిని ఎల్లయ్య అనే రైతుకు సంబంధించిన గేదె విద్యుదాఘాతానికి గురై శనివారం మృతిచెందింది. దాదాపు రూ.90వేల నష్టం జరిగిందని, నిరుపేద అయిన ఎల్లయ్యకు పరిహారం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరారు.

• గ్రామ సమస్యలు పరిష్కరించాలి

రామగిరి: మండలంలోని బుధవారంపేట గ్రామ సమస్యలు పరిష్కరించాలని పీఆర్‌ ఫౌండేషన్‌ ఫర్‌ సొసైటీ వెల్‌నెస్‌ అండ్‌ ఎంపవర్‌మెంట్‌ సంస్థ ప్రతినిధులు కాటిపల్లి శ్రీనివాస్‌, పొలంపల్లి రవి కోరారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్‌ దాసరి వేణును కలిసి వినతిపత్రం అందజేశారు.

• కాంగ్రెస్‌ హయాంలోనే గ్రామాభివృద్ధి

కమాన్‌పూర్‌: మండలంలోని రొంపికుంటలో కాంగ్రెస్‌ హయాంలో మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో అభివృద్ధి జరిగిందని గ్రామానికి చెందిన కాంగ్రెస్‌ నాయకులు అన్నారు. గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శ్రీధర్‌బాబును విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు లేదన్నారు. మాజీ సర్పంచ్‌ కట్కం రవీందర్‌, నారాయణ, బాద్రపు శంకర్‌, కోలా నర్సగౌడ్‌, గుమ్మడి శ్రీనివాస్‌, సతీశ్‌, కమ్మగోని మల్లయ్య, వెంకన్న, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

• అవినీతికి పాల్పడిన వారి నుంచి నిధులు రికవరీ చేయాలి

మంథని: మండలంలోని గోపాల్‌పూర్‌ గ్రామపంచాయతీకి సంబంధించి 2019 నుంచి 2023 వరకు సుమారు రూ.75లక్షల అవినీతి జరిగిందనే ఫిర్యాదుపై కేవలం ఒక్క పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌పై వేటు వేసి మిగతా బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని గ్రామ మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్‌ చంద్రు రాజమల్లు ప్రశ్నించారు. అవినీతికి పాల్పడిన వారి నుంచి నిధులు రికవరీ చేయాలని ఆయన డిమాండ్‌ చేశారు. గత సంవత్సరం డిసెంబర్‌ 23న ఫిర్యాదు చేస్తే 12 నెలల తర్వాత 2024 డిసెంబర్‌ 3న విచారణ చేపట్టారన్నారు. నిధుల దుర్వినియోగంపై డివిజనల్‌ పంచాయతీ అధికారి, జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక సమర్పించారన్నారు. రూ.50లక్షలకు పైగా దుర్వినియోగమైనట్లు నిర్ధారణకు వచ్చిన అధికారులు ఆ కాలంలో పనిచేసిన నలుగురిపై చర్యలు తీసుకోకుండా ఒక్కరిపై చర్యలు తీసుకున్నారన్నారు. ఈ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు.

• వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

సుల్తానాబాద్‌రూరల్‌: ప్రతీరోజు వ్యాయామం చేస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పీహెచ్‌సీ వైద్యుడు ఉదయ్‌కుమార్‌ అన్నారు. మండలంలోని గర్రెపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ రక్తపోటు నివారణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వైద్యసిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు.

కాల్వశ్రీరాంపూర్‌: కాల్వశ్రీరాంపూర్‌లో వైద్యారోగ్యశాఖ నేతృత్వంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మెడికల్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ శ్రీనివాస్‌, డాక్టర్లు మహేందర్‌, పీహెచ్‌ఎన్‌వో భాగ్యలక్ష్మి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జూలపల్లి: జూలపల్లిలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, యునానీ వైద్యాధికారి,హెచ్‌వీ వసంత, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కుల పంపిణీ



సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు అందిస్తున్న గంట రాములు

ఓదెల: మండలంలోని హరిపురం గ్రామంలో ఎమ్మెల్సీ ఎల్‌.రమణ సహకారంతో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులను ఓదెల మాజీ జడ్పీటీసీ గంట రాములుయాదవ్‌ శనివారం పంపిణీ చేశారు. హరిపురం గ్రామానికి చెందిన హేమలత, గ్యారవేని రమ్య, వేల్పుల సరోజనకు మాజీ జడ్పీటీసీ సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులు అందజేశారు. హరిపురం మాజీ ఉపసర్పంచు గ్యారవేని నాగరాజుయాదవ్‌, నాయకులు ఐలయ్య, మహేశ్‌, అనిల్‌, రవి పాల్గొన్నారు.

రైల్వే గూడ్స్‌ పార్సిల్‌ సర్వీస్‌ కొనసాగించాలి

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి రైల్వేస్టేషన్‌ నుంచి ఇతర ప్రాంతాలకు రవాణా చేసే సరుకులకు గూడ్స్‌ పార్సిల్‌ సర్వీస్‌ను కొనసాగించాలని రైల్వే హమాలీలు కోరారు. శనివారం పెద్దపల్లికి వచ్చిన రైల్వే జీఎం అనిల్‌కుమార్‌ జైన్‌కు వినతిపత్రం అందించారు. సమస్యలు పరిష్కరించి, తమకు ఉపాధి కల్పించేలా చూడాలని కోఆపరేటివ్‌ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగ సంపత్‌యాదవ్‌ కోరారు. మోహన్‌, శ్రీశైలం, రవి, వెంకటేశ్‌, శ్రీనివాస్‌, రాజేశం, సంపత్‌, రాజ్‌కుమార్‌, రాజు, రాజేందర్‌ ఉన్నారు.

పిల్లిపల్లెలో పెద్దమ్మతల్లి ఉత్సవాలు ప్రారంభం



పెద్దమ్మతల్లి ఊరేగింపులో పాల్గొన్న ప్రజలు

కమాన్‌పూర్‌: మండల కేంద్రంలోని పిల్లిపల్లెలో పెద్దమ్మతల్లి ఉత్సవాలు శనివారం ప్రారంభం అయ్యాయి. కాగా నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ఊరేగించారు. పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం హోమం, సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్‌ 14వ డివిజన్‌ వీర్లపల్లి గ్రామంలోని పోచమ్మ దేవాలయం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ప్రతీరోజు మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు మద్యం సేవించి మద్యం మత్తులో దాడులకు పాల్పడుతున్నట్లు స్థానికులు చెప్తున్నారు. మహిళలు ఒంటరిగా రోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్నారు. గోదావరిఖని టూటౌన్‌ పోలీసులు స్పందించి బహిరంగంగా మద్యం తాగుతున్న వారిపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్‌ చేస్తున్నారు.

వాట్సాప్‌ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్‌ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్‌ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ఏరియా సింగరేణి ఆసుపత్రిలో రక్తపోటు దినోత్సవం



మాట్లాడుతున్న ఆసుపత్రి సూపరింటెండెంట్‌ అంబిక

గోదావరిఖని: ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సింగరేణి ఏరియా హిస్పిటల్‌లో రక్తపోటుపై శనివారం అవగాహన కల్పించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌ డాక్టర్‌ అంబిక పాల్గొని రక్తపోటు రావడానికి గల కారణాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు పాండురంగాచారి, సందీప్‌, విష్ణుమూర్తి, మురళి పాల్గొన్నారు. అలాగే ఆర్జీ–2 ఏరియా సెక్టార్‌–3 డిస్పెన్సరీలో కూడా రక్తపోటు గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలకు అవగాహన కల్పించారు.

ప్రతీరోజు తప్పకుండా వ్యాయామం చేయాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జీఎంలు సుధాకర్‌రావు, కె.నాగేశ్వర్‌రావు, జి.రఘుపతి

రామగిరి: ప్రతీఒక్కరు రోజూ వ్యాయమం చేయాలని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వర్‌రావు అన్నారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో హెచ్‌ఆర్‌డీ జీఎం రఘుపతితో కలిసి వారు మాట్లాడారు. రక్తపోటుపై అవగాహన కల్పించేందుకు ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి, ఉద్యోగులకు అందజేశారు. సెంటినరికాలనీ డిస్పెన్సరీ విభాగాధిపతి డా.కళ్యాణ్‌ చక్రవర్తి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు బీపీ, షుగర్‌ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘాల నాయకులు సంతోష్‌కుమార్‌, కోట రవీందర్‌రెడ్డి, గ్రంధి శ్రీనివాస్‌, ఎస్‌వోటూ జీఎంలు బండి సత్యనారాయణ, సత్యనారాయణ, విభాగాధిపతులు శ్రీనివాసులు, రామ్మోహన్‌, చంద్రశేఖర్‌, బి.సుదర్శనం, నాగేశ్వరరావు, సుధాకర్‌, ఐలయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

నాగెపల్లి సీ బ్లాక్‌ను సింగరేణి స్వాధీనం చేసుకోవాలి



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

రామగిరి: కాలువ మళ్లింపు పనులు వెంటనే నిలిపివేయాలని, నాగెపల్లి సీ బ్లాక్‌ను సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకోవాలని మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ పూదరి సత్యనారాయణగౌడ్‌, మాజీ సర్పంచ్‌ కొండవేన ఓదెలు డిమాండ్‌ చేశారు. నాగెపల్లి సీ బ్లాక్‌లో సింగరేణి బ్లాస్టింగ్‌తో దెబ్బతిన్న ఇళ్లను వారు శనివారం గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. బ్లాస్టింగ్‌ జరిగిన రోజు బాధితులకు న్యాయం చేస్తామని ఆర్జీ–3 జీఎం, గోదావరిఖని ఏసీపీలు బాధితులకు ఇచ్చిన హామీలను మర్చిపోయారా అని ప్రశ్నించారు. రాస్తారోకో నిర్వహించిన రోజు ఇచ్చిన హామీలు ప్రస్తుతం అమలు కావడం లేదన్నారు. అధికారులు దృష్టిసారించి పనులు పూర్తి చేయాలన్నారు. నాయకులు కుమార్‌యాదవ్‌, కాపురబోయిన భాస్కర్‌, వేగోలపు శ్రీనివాస్‌, చిట్టంపల్లి అనిల్‌, కొండవేన ప్రభాకర్‌, కొండవేన సుధాకర్‌, పోలు సంతోష్‌, చంటి, సంతు, మల్యాల సారయ్య, కలవేన వెంకటేశ్‌ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ సర్కార్‌తోనే రైతులకు మేలు



మాట్లాడుతున్న నాయకులు

పెద్దపల్లిరూరల్‌: కాంగ్రెస్‌ హయాంలోనే రైతులకు మేలు జరుగుతోందని, రైతులు ప్రభుత్వానికి అండగా ఉండడాన్ని జీర్ణించుకోలేని బీజేపీ నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు ఆరె సంతోష్‌కుమార్‌ అన్నారు. అప్పన్నపేట గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి ఎమెల్యే విజయరమణారావు పదవి ఉన్నా, లేకున్నా రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తారనే విషయం ఈ ప్రాంత రైతాంగానికి తెలుసన్నారు. ఎన్‌ఆర్‌ఐగా ఉన్న ప్రస్తుత బీజేపీ నేత సురేశ్‌రెడ్డి తనఉనికి కోసం ఎమ్మెల్యేపై అసత్యపు ఆరోపణలు చేశారని అన్నారు. తనకు అధికారం కావాలనే దురాశతో రోజుకో పార్టీ మార్చే సురేశ్‌రెడ్డి.. అంకితభావంతో రైతులకు సేవలు అందిస్తున్న ఎమ్మెల్యేపై నిందారోపణలు చేయడం ఏంటని ప్రశ్నించారు. వాస్తవంగా ఆధారాలతో వస్తే తాము చర్చించడానికి సిద్ధమని తెలిపారు. కిసాన్‌సెల్‌ మండల అధ్యక్షుడు తిరుపతిరావు, యూత్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు జడల రాజు, నాయకులు తమ్మడవేన శ్రీనివాస్‌, మెండె రవి, సంతోష్‌, మహేశ్‌ ఉన్నారు.

హనుమాన్‌ భక్తుల నగర సంకీర్తన

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌లో హనుమాన్‌ మాలధారణ స్వాములు నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములు భజన, హనుమాన్‌ సంకీర్తలతో వాడవాడలా శోభాయాత్ర నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్‌ రఘువీర్‌సింగ్‌ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జెల్ల కనుకయ్య, గుండు రాజమౌళి, జక్కని శివ,బొజ్జ స్వామి, నరేశ్‌, హనుమాన్‌ భక్తులు పాల్గొన్నారు.